క్లుప్తంగా

దివ్యాంగులకు ఉపకరణాలు

బుట్టాయగూడెం: జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో దివ్యాంగుల గుర్తింపు శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎంపీపీ కారం శాంతి, జెడ్పీటీసీ మొడియం రామతులసి, ఎంపీడీఓ వేణుగోపాల్‌రెడ్డి ప్రారంభించారు. దివ్యాంగులకు అవసరమైన పరికరాల కోసం రిజిస్ట్రేషన్లు చేసుకోవాలని, మళ్లీ శిబిరం నిర్వహించి ఎంపికైన వారికి ఉపకరణాలను అందజేస్తామని చెప్పారు. జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం కోఆర్డినేటర్ డి. శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులకు ఇళ్ల స్థలాలు

జంగారెడ్డిగూడెం రూరల్: అర్హులందరికీ ఇళ్ల స్థలాలు ప్రభుత్వం మంజూరు చేస్తోందని జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి అన్నారు. మండలంలోని శ్రీనివాసపురంలో జగనన్న ఇళ్లస్థలాల లేఔట్‌లో లబ్ధిదారు తగరం సోమాలమ్మ ఇంటి నిర్మాణానికి జెడ్పీటీసీ బాబ్జి, సర్పంచ్ పోల్నాటి శ్రీనివాసరావు శంకుస్థాపన చేశారు. ఎంపీటీసీ జుజ్జవరపు తాతారావు పాల్గొన్నారు.

దళితవాడలను సందర్శించాలి

టి. నర్సాపురం: హక్కులు పొందటంలో సమస్యలుంటే వెంటనే అధికారులకు తెలియజేయాలని జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ జిల్లా సభ్యులు అజయ్ బాబు అన్నారు. పౌరహక్కుల దినోత్సవం పురస్కరించుకొని టీ నర్సాపురంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నెలలో ఆఖరి రోజున అధికారులు దళితవాడలను సందర్శించి ప్రజల సమస్యలు పరిష్కరించాలన్నారు. రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి సంజీవ్ రావు, ఎంపీడీవో మంగాకుమారి. ఎంఈఓ రామ్మూర్తి ,డిటి ఉదయ్, రాధాకష్ణ పాల్గొన్నారు.

ఏకలవ్య జయంతి

కొయ్యలగూడెం: ఎంతో గురుభక్తి ఉన్నవాడు ఏకలవ్యుడు అని ఏకలవ్య ఎరుకుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు పోలా రామకృష్ణ పేర్కొన్నారు. కొయ్యలగూడెంలో ఎస్టీ కమ్యూనిటీ హాల్ వద్ద ఉన్న ఏకలవ్యుని విగ్రహం వద్ద సంఘం సభ్యులు ఏకలవ్యుడు జయంత్యుత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జయంత్యుత్సవాలకు ముఖ్యఅతిథిగా మాజీ సర్పంచ్ పోలా సోమయ్య హాజరయ్యారు. సంఘ ఉపాధ్యక్షుడు జగన్నాథం సుంకరి, పాగదాల పుల్లయ్య, కోతాడి బాలు, పోలా సత్తిబాబు, జగన్నాథం నరసింహమూర్తి, జగన్నాథం హరికష్ణ ప్రసాద్, పూజారి రాటాలు, పూజారి చిన్న పాల్గొన్నారు.







జగన్ పాలనలో ప్రతి కుటుంబంలో ఆనందం



ధర్మాజీగూడెంలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే ఎలీజా

లింగపాలెం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి పాలనలోనే రాష్ట్రంలోని ప్రతి కుటుంబం సంతోషంగా ఉన్నారని చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా అన్నారు. లింగపాలెం మండలం ధర్మాజీగూడెంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం ఎమ్మెల్యే ఎలీజా, సర్పంచ్ కొత్తూరి మౌనిక, సొసైటీ చైర్మన్ ఉప్పలపాటివరప్రసాద్ నాయకులు కలసి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ఏమైనా సమస్యలు ఉన్నాయా, ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందుతున్నాయా, ప్రభుత్వ పథకాలకు ఇంకా ఎవరైనా అర్హులు ఉన్నారా, అన్న విషయాలను నేరుగా ప్రజలను ఎమ్మెల్యే ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాలనలో ప్రజలకు అందించిన లబ్ధిని వివరించారు. స్థానికులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో సంక్షేమ పాలన పారదర్శకంగా అందిస్తున్న వైఎస్ జగన్‌మోహనరెడ్డికి ప్రతి ఒక్కరూ అండగా ఉండాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా సతీమణి ఉన్నమట్ల జాన్సి, ఉమెన్ డెవలప్మెంట్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ రీజనల్ చైర్మన్ వందనపు సాయి బాలపద్మ, మాజీ ఏఎంసీ చైర్మన్ మందలపు సాయిబాబు, మండల వైస్ ఎంపీపీ మట్టా సురేష్, ఎంపీటీసీ మేకల రాజ్యలక్ష్మి, మండల వైసీపీ ముఖ్యనేత మునునూరి వెంకటేశ్వరరావు, మండల సచివాలయ కన్వీనర్ అన్నపనేని శాంతరావు, ధర్మాజీగూడెం గ్రామ పార్టీ అధ్యక్షుడు మేకల రాజు, మార్కెట్ యార్డు డైరెక్టర్లు కుప్పాల రామకష్ణ, రాధాకృష్ణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైఎస్సార్ సీపీ నాయకులు మందలపు నరిశింహరావు, నూతలపాటి శ్రీను, గారపాటి రాంబాబు, కర్లపూడి ఆనంద్, అధికారులు పాల్గొన్నారు.

నేడు ధర్మాజీగూడెంలో గడపగడపకు

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం ధర్మాజీగూడెంలో నిర్వహించనున్నట్టు మండల వైసీపీ ముఖ్యనేత మునునూరి వెంకటేశ్వరరావు తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు ధర్మాజీగూడెంలో జరిగే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా నిర్వహించనున్నట్లు తెలిపారు.

ప్రతిష్టాత్మకంగా 'జగనన్న సురక్ష'



ద్వారకాతిరుమలలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకట్రావు

ద్వారకాతిరుమల: అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించాలన్న ఉద్దేశ్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. స్థానిక కాపు కల్యాణ మండపంలో జగనన్న సురక్షపై శుక్రవారం నియోజకవర్గ స్థాయి మీడియా సమావేశాన్ని నిర్వహించారు. అందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు మాట్లాడుతూ కుల, మత, పార్టీలకు అతీతంగా, వివక్షకు తావు లేకుండా, నూటికి నూరుశాతం సంతృప్తికర స్థాయిలో పారదర్శకంగా సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ అందించడమే సంకల్పంగా ఈ నెల 24వ తేదీ నుంచి ఇంటింటి సర్వే మొదలైందన్నారు. వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు వారం రోజుల పాటు గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి సర్వే చేశారన్నారు. అర్హత ఉండి పథకాలు అందని వారిని గుర్తించి వారికి న్యాయం చేస్తామని చెప్పారు. జులై 1న మొట్టమొదటిగా ద్వారకా తిరుమల సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెలికాని రాజబాబు, ఏఎంసీ చైర్మన్ గన్నమని జనార్థనరావు, దేవరపల్లి, నల్లజర్ల ఎంపీపీలు కేవీకే దుర్గారావు, బంకా జయలక్ష్మి, గోపాలపురం, దేవరపల్లి, ద్వారకాతిరుమల జెడ్పీటీసీలు కాకులపాటి లలిత, పొట్టి స్వర్ణకుమారి, చిగురుపల్లి శామ్యూల్, నాలుగు మండలాల పార్టీ కన్వీనర్లు పోతిరెడ్డి నాగరాజు, కూచిపూడి సతీష్, గగ్గర శ్రీనివాస్, ప్రతాపనేని వాసు, మాజీ ఏఎంసీ చైర్మన్ నరహరిశెట్టి రాజేంద్రబాబు, సొసైటీ చైర్‌పర్సన్‌లు కారుమంచి రమేష్, చెరుకూరి ప్రసాదరావు, గోపా నాగేశ్వరరావు, గుర్రాల లక్ష్మణ్, బొండాడ వెంకన్నబాబు, దాకారపు బంగారమ్మ, మల్లెపూడి నాగమణి, జంగా వెంకట కృష్టారెడ్డి, మానుకొండ సుబ్బారావు, ఉక్కుర్తి వెంకట్రావు, చిలుకూరి చంద్రం, పెద్దిరెడ్డి జ్యోతి శ్రీనివాస్, రుద్ర శివాజీ, సర్పంచ్ కుంటం స్వర్ణలత, భోగరాజు చిన్న చిన్ని తదితరులున్నారు.

కుట్టుమిషన్ల పంపిణీ

జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మూడేళ్లుగా చేసిన సేవా కార్యక్రమాల బాధ్యతలు శుక్రవారం పూర్తవుతున్న సందర్భంగా మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశామని రోటరీ క్లబ్ అధ్యక్షుడు దాకారపు కృష్ణ అన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక శ్రీమల్లాది సీతారామలింగేశ్వరరావు రోటరీ కమ్యూనిటీ హాల్‌లో కార్యదర్శి వూడా రాంగోపాల్ (గోపీ) నిర్వహణలో రోటరీ నుంచి లిటిల్ ఏంజిల్స్ సంస్థ ప్రతినిధి తాండ్ర పద్మజ ఆధ్వర్యంలో కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. అధ్యక్షుడు దాకారపు కృష్ణ యువదాత గొట్టుముక్కల వంశీరాజును అభినందించారు. బెస్ట్ ప్రెసిడెంట్, బెస్ట్ సెక్రటరీ అవార్డులతో పాటు ప్రతిష్టాత్మక అవార్డులు ఇటీవల అందుకున్న దాకారపు కృష్ణ, వూడా రాంగోపాల్‌ను సత్కరించారు. కౌన్సిలర్ నంబూరి రామచంద్రరాజు, మంతెన సత్యనారాయణరాజు, చార్టర్ సభ్యులు చామర్తి శ్రీరాములు, రోటరీ ప్రెసిడెంట్ ఎలెక్ట్ రొంగల దేవీప్రసాద్, సెక్రటరీ ఎలక్ట్ బవిరిశెట్టి పాల్గొన్నారు

నేడు నూతన కార్యవర్గం ప్రమాణం

శ్రీమల్లాది సీతా రామలింగేశ్వరరావు రోటరీ కమ్యూనిటీ హాల్‌లో 2023-24 అధ్యక్ష, కార్యదర్శులుగా రొంగల దేవీప్రసాద్, బవిరిశెట్టి హనుమాన్ తిలక్‌తో కూడిన నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొంటారన్నారు.

నిర్వాసితులకు పునరావాసం కల్పించాలి



మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు

జంగారెడ్డిగూడెం: పోలవరం నిర్వాసితులకు ముందుగా పునరావాస ప్యాకేజీ భూమికి భూమి, ఇల్లుకి ఇల్లు ఇచ్చి తర్వాత ప్రాజెక్టును పూర్తిచేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఈ నెల 20న ఏటపాక మండలం నెళ్లిపాకలో మొదలైన పోలవరం పోరు కేక పాదయాత్ర శుక్రవారం జంగారెడ్డిగూడెం చేరుకుంది. స్థానిక జేపీ సెంటర్‌లో ఏర్పాటు చేసిన సభకు పార్టీ జంగారెడ్డి మండల కార్యదర్శి మానుకొండ జీవరత్నం అధ్యక్షత వహించారు. సభకు ముఖ్య అతిథిగా సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఏ గఫూర్ హాజరయ్యారు. ముందుగా స్థానిక మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ నిర్వాసితులకు 2013 భూసేకరణ చట్ట ప్రకారం పరిహారం ఇవ్వాలన్నారు. సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింగరావు పోరు కేక యాత్రకు తరఫున మద్దతు తెలిపారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారాం, అల్లూరి సీతారామరాజు జిల్లా కార్యదర్శి వి రవి కిరణ్ పాల్గొన్నారు.

మారణకాండకు బీజేపీదే పూర్తి బాధ్యత

జంగారెడ్డిగూడెం: మణిపూర్ ఆదివాసీలపై జరుగుతున్న మారణకాండకు బీజేపీ పార్టీదే పూర్తి బాధ్యత అని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి టీ. సుధాకర్ విమర్శించారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, వడ్డీ వ్యాపారుల దోపిడీకి వ్యతిరేకంగా 1855లో సంతాల్ జాతి గిరిజన గిరిజనేతర ప్రజలు సాగించిన పోరాటాన్ని స్మరిస్తూ రాష్ట్రవ్యాప్తంగా సభలు నిర్వహించారు. ట్రైబల్ ఫోరం పిలుపుమేరకు అఖిల భారత రైతు కూలీ సంఘం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జంగారెడ్డిగూడెం ధర్మన్న స్మారక భవనంలో బహిరంగ సభ జరిగింది. ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్ముల సురేష్ అధ్యక్షతన జరిగిన సభలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి టీ.సుధాకర్ మాట్లాడారు. ఈ సభలో ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు వెట్టిసుబ్బన్న, నాయకులు పీ.శ్రీనివాస్, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కోశాధికారి కేవీ రమణ, రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

జెడ్పీ నిధులతో తాగునీటి బోర్లు

కొయ్యలగూడెం: గడపగడపకు మన ప్రభుత్వ నిర్వహణ ప్రతి ఫలాలు ఒక్కొక్కటిగా ప్రజలకు అందుతున్నాయి అని జెడ్పీటీసీ దాసరి శ్రీ లక్ష్మీ పేర్కొన్నారు. శనివారం పరింపూడి పంచాయతీ పరిధిలో రూ.8 లక్షల జెడ్పీ నిధుల ద్వారా ఏర్పాటు చేసే తాగునీటి బోర్ల ప్రారంభ పూజలకు ప్రజా ప్రతినిధులతో కలిసి ఆమె పాల్గొన్నారు. సర్పంచ్ ముప్పిడి విజయకుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్టీ ఏరియాలో ఒకటి, పాత పరింపుడిలో ఒకటి చొప్పున చేరో రూ.4 లక్షలతో నిర్మాణం చేపట్టారు. ఎంపీపీ గంజి మాల రామారావు, వైస్ ఎంపీపీ మట్ట వనజ లక్ష్మీ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గొడ్డటి నాగేశ్వరరావు, ఫుడ్ కమిషన్ నంబర్ గంజిమాలదేవి, ఉప సర్పంచ్ సంకుకొండ, ఎంపీటీసీ గంటా శ్రీను, ఎంపీడీవో ఆర్ బేబీ శ్రీలక్ష్మీ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఉదయ్ కుమార్, మాజీ సర్పంచ్ పోలా సోమయ్య, వార్డు సభ్యులు ఏలేటి భాస్కర్, పూలపల్లి రవి, బూసి త్రిమూర్తులు పాల్గొన్నారు.

మేధావులపై అక్రమ కేసులు అన్యాయం

జంగారెడ్డిగూడెం: ములుగు జిల్లా పోలీసులు అక్రమంగా బనాయించిన అక్రమ కేసును వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రగతిశీల మహిళా సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గం డిమాండ్ చేసింది. జంగారెడ్డిగూడెంలో నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ప్రజా సంఘాల నాయకులను నిషేధిత మావోయిస్టులుగా ముద్రవేసి, వారిపై దేశద్రోహం, తదితర కేసులు మోపి నిర్బంధానికి గురి చేయడం సరికాదన్నారు. కాపుదాసి శాంతి పాల్గొన్నారు.

ఉపా చట్టం కేసులు ఎత్తివేయాలి

టి నరసాపురం: ప్రజా గాయని అరుణోదయ విమలక్క, మొహన్ బైరాగిపై తెలంగాణలో నమోదు చేసిన ఉపా కేసును ఎత్తివేయాలని ఏపీఆర్‌సీఎస్ ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్ డిమాండ్ చేశారు. టి నరసాపురంలో ఉపా చట్టం కేసులు ఎత్తివేయాలిని కోరుతూ ఏపీ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన తెలిపారు.

అభివృద్ధికి సమష్టి కృషి

జంగారెడ్డిగూడెం: పట్టణాభివృద్ధికి సమష్టిగా కృషి చేస్తామని చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి తెలిపారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని వార్డులకు సమాన ప్రాతినిధ్యం కల్పిస్తామన్నారు. వైస్ చైర్మన్ కంచర్ల వాసవిరత్నం, సభ్యులు కే.సురేష్, కే.రమాదేవి, ఎం.సుబ్బలక్ష్మి, తాతాజీ, నంబూరి రామచంద్రరావు, బీ. ప్రసాద్ వీధిలైట్ల సమస్యను పరిష్కరించాలని కోరారు. అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో పలు పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు చేశారు. జగనన్న లేఅవుట్‌లో రూ. 8 లక్షలతో కొత్తబోరు ఏర్పాటుకు టెండరు ఖరారు. వివిధ వార్డుల్లో సీసీ రోడ్లు, సీసీ డ్రెయినేజీల నిర్మాణానికి, పైపులైన్ ఏర్పాటుకు, మున్సిపల్ కార్యాలయానికి లిఫ్ట్ ఏర్పాటుకు టెండర్లు ఆమోదించారు. సమావేశంలో వైస్ చైర్మన్లు ఎం. అంజి, కంచెర్లవాసవి రత్నం, కమిషనర్ జీ.భవాని ప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బాలరాజును కలిసిన ఎస్సై వెంకన్న

బుట్టాయగూడెం: బుట్టాయగూడెం ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన కె. వెంకన్న శుక్రవారం మండలంలోని దుద్దుకూరులో ఎమ్మెల్యే తెల్లం బాలరాజును మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకన్న మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని అన్నారు.

నేడు బాలరాజు పర్యటన

బుట్టాయగూడెం: ఎమ్మెల్యే తెల్లం బాలరాజు శనివారం ఉదయం 9 గంటలకు బుట్టాయగూడెం మండలం అంతర్వేదిగూడెంలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష ప్రారంభ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ అల్లూరి రత్నాజీరావు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఉదయం 10 గంటలకు స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన అమ్మ ఒడి వారోత్సవాల కార్యక్రమంలో పాల్గొంటారని ఆయన చెప్పారు.

చోరీకి పాల్పడిన వ్యక్తి అరెస్టు

కొయ్యలగూడెం: కొయ్యలగూడెంలో శ్రీ లక్ష్మీ టైల్స్ అండ్ శానిటరీ షాపులో చోరీకి పాల్పడిన వ్యక్తిని అరెస్ట్ చేసి కోర్టుకు హాజరు పరిచినట్లు జీజే విష్ణువర్ధన్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం బొండాడ శ్రీనుకు చెందిన టైల్స్ అండ్ శానిటరీ దుకాణంలోని రూ.2లక్షల నగదు కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు దర్యాప్తులో భాగంగా అచ్యుతాపురానికి చెందిన చావల రామాంజనేయులు నగదు చోరీ చేసినట్లు గుర్తించారు. రామాంజనేయులు అరెస్టు చేసి నగదు స్వాధీనం చేసుకుని నిందితుడిని కోర్టుకు హాజరు పరిచినట్లు ఎస్సై తెలిపారు.

రెండు ట్రాక్టర్లు, జేసీబీ స్వాధీనం

జంగారెడ్డిగూడెం రూరల్: జంగారెడ్డిగూడెం మండలం వేగవరం ఎర్రకాలువ సమీపంలో అక్రమంగా మట్టి తవ్వుతున్న ఒక జేసీబీ, 2 ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై సాగర్ బాబు తెలిపారు. ఎర్ర కాలువలో అక్రమంగా మట్టి తవ్వుతున్నారన్న సమాచారం అందుకున్న ఎస్సై తన సిబ్బందితో వెళ్లి దాడి చేశారు. అక్రమంగా మట్టి తవ్వకాలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

కూలీ ఇవ్వాలని వినతి

కుక్కునూరు: తునికాకు కార్మికులకు చెల్లించాల్సిన కూలీ సొమ్ము, బోనస్ వెంటనే అందించాలని కోరుతూ శుక్రవారం సీపీఐ ప్రజా పంథా జంగారెడ్డి గూడెం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో, కుక్కునూరు డీఆర్‌ఓకు వినతిపత్రం అందజేశారు. ఆ పార్టీ జంగారెడ్డిగూడెం డివిజన్, కార్యదర్శి ఎస్‌కే గౌస్ మాట్లాడుతూ, మే నెలలో రుద్రమ్మకోట అమరవరం రేంజ్ తునికాకు యూనిట్ల పరిధిలోని గ్రామాల ప్రజలు తునికాకు సేకరించారని వారికి వెంటనే కూలీ డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీపీఐ ఎం ఎల్ ప్రజాపంథా కుక్కునూరు మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు విగ్రహావిష్కరణ

లింగపాలెం: అమరజీవి పొట్టి శ్రీరాములు దేశానికి చేసిన సేవలు మరవలేనివని ఆర్యవైశ్య జిల్లా గవర్నర్ జూలూరి కాశీవిశ్వనాథం అన్నారు. రంగాపురం వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో క్యాబినెట్ సెక్రటరీ సన్నిధి ఉదయ ప్రవీణ్ కుమార్, క్యాబినెట్ ట్రెజరర్ మానేపల్లి మోహన్ గుప్తా, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ చిట్లూరి సత్యన్నారాయణ, రీజయన్ చైర్‌పర్సన్ ముద్దుల పవన్‌కుమార్, క్లబ్ అధ్యక్షుడు ఉప్పుల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నేటి నుంచి జగనన్న సురక్ష

చింతలపూడి: మండలంలోని 21 సచివాలయాల పరిధిలో జూలై 1వ తేదీ నుంచి జగనన్న సురక్ష సర్వే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ మురళీకృష్ణ శనివారం తెలిపారు. మండలంలో రెండు బృందాలుగా అధికారులు జగనన్న సురక్షలో పాల్గొంటారని తెలిపారు.

నష్ట పరిహారం కోరుతూ వినతి

కుక్కునూరు: గతేడాది గోదావరి వరద సమయంలో ఇళ్లు కూలిపోవడంతో పునరావాస కాలనీలలో తలదాచుకుంటున్న నిర్వాసితులకు మంచినీటి సరఫరా చేయాలని, గోదావరి వరదలకు దెబ్బతిన్న ఇళ్లకు సంబంధించి ప్రభుత్వం ప్రకటించిన నష్టపరిహారాన్ని బాధితుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం కుక్కునూరు ఏ బ్లాక్ నిర్వాసితులు తహసీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. వరదల సమయంలో బాధిత కుటుంబాలను, సామాన్లను తరలించేందుకు, బియ్యం, కూరగాయలు, మంచినీటిని సహాయక శిబిరాలలో తలదాచుకుంటున్న వారికి అందించేందుకు అధికారులు స్థానికంగా ఉన్న ట్రాక్టర్లను వినియోగించారని వాటికి సంబంధించి బిల్లులు ఇవ్వాలని వాహన యజమానులు కోరారు.

ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత



మంగయ్యపాలెంలో ప్రజలకు పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే బాలరాజు

బుట్టాయగూడెం: అధికారంలోకి వచ్చిన రోజు నుంచి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. మండలంలోని మంగయ్యపాలెం సచివాలయ పరిధిలోని దండిపూడి, మంగయ్యపాలెం, నాగంపాలెం, చింతలగూడెం గ్రామాల్లో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలరాజు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వివరాలను వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నాలుగేళ్ల కాలంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో పథకాల ద్వారా పొందిన లబ్ధిని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు అల్లూరి రత్నాజీరావు, ఆరేటి సత్యనారాయణ, సయ్యద్ బాజీ, జెడ్పీటీసీ మొడియం రామతులసి, ఎంపీపీ కారం శాంతి, కోఆప్షన్ మెంబర్ ఎస్‌కె బాజీ, సర్పంచ్‌లు మాల్చి వెంకన్నబాబు, పాడియం లక్ష్మి, మడకం రామలక్ష్మి, తెల్లం వెంకటలక్ష్మి, కుంజా దుర్గమ్మ, పెడకం విజయలక్ష్మి, బన్నే బుచ్చిరాజు, కుంజా వెంకటేశ్వరరావు, జోడే సత్యదుర్గాప్రసాద్, ఈఓపీఆర్‌డీ ఎం. శ్రీహరి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మురళీకృష్ణ, కార్యదర్శి కె. వెంకటేశ్వరరావు, ఎస్సై కె. వెంకన్న, వైఎస్సార్‌సీపీ నాయకులు దినేష్ పాల్గొన్నారు.









